# MAHATMA GANDHI INSTITUTE OF TECHNOLOGY

## Sakshi - 31.10.2018

### ఎంజీఐటీలో రక్తదాన శిబిరం

**మణికొండ:** జాతీయ సేవాసంస్థ కార్యక్రమంలో భాగంగా గండిపేటలోని మహాత్మాగాంధీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో మంగళవారం విద్యార్థులు రక్తదాన శిబిరం నిర్వహించారు. లయన్స్‌క్లబ్ ఆఫ్ హైదరాబాద్, హిమబిందూ బ్లడ్ బ్యాంక్ వారి సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ రవిచందర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో సేవా భావాన్ని పెంపొందించే క్రమంలో బాగంగా ప్రతీ సంవత్సరం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు.



**రక్తదానం చేస్తున్న ఎన్ఎస్ఎస్ విద్యార్థులు**

మొత్తం 104యూనిట్ల రక్తాన్ని సేకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు ఆయా సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## AndhraJyothi - 31.10.2018

### ఎంజీఐటీ కళాశాలలో రక్తదాన శిబిరం

**నార్సింగ్, అక్టోబర్ 30 (ఆంధ్రజ్యోతి):** గండిపేటలోని ఎంజీఐటీ ఇంజనీరింగ్ కళాశాల్లో లయన్స్ క్లబ్ ఆఫ్ జూబ్లీహిల్స్ హిమబిందు బ్లడ్ బ్యాంకు వారు రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులు 104 మంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ డాక్టర్ రవిచంద్రన్ మాట్లాడుతూ సామాజిక సేవ ఎన్ఎస్ఎస్ కార్యక్రమంలో బాగంగా తమ విద్యార్థులు ఈ రక్తదానం చేశారని తెలియజేశారు.



రక్తదాన శిబిరంలో ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ డాక్టర్ రవిచంద్రన్‌తో పాటు విద్యార్థులు, తదితరుల

## Eenadu - 31.10.2018

### ఎంజీఐటీ కళాశాలలో రక్తదాన శిబిరం



**రక్తదానం చేస్తున్న విద్యార్థులతో కళాశాల ప్రతినిధులు**

**నార్సింగి, న్యూస్‌టుడే:** గండిపేటలోని మహాత్మాగాంధీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఎంజీఐటీ)లో విద్యార్థులు మంగళవారం రక్తదానం చేశారు. లయన్స్ క్లబ్ ఆఫ్ జూబ్లీహిల్స్ వారి సహకారంతో హిమబిందు రక్తనిధి కేంద్రం వారు విద్యార్థుల నుంచి రక్తాన్ని సేకరించారు. 104 మంది విద్యార్థులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారని కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం అధిపతి ప్రొ. రవిచందర్ తెలిపారు. తమ కళాశాల విద్యార్థులు ఏటా స్వచ్ఛందంగా రక్తదానం చేస్తారని చెప్పారు. లయన్స్‌క్లబ్, హిమబిందు రక్తనిధి కేంద్ర ప్రతినిధులు పాల్గొన్నారు.